క్లుప్తంగా

బోనమెత్తిన ఉపమాక



ఉపమాకలో బోనాలు ఊరేగిస్తున్న భక్తులు

నక్కపల్లి: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండలంలోని ఉపమాకలో దుర్గాభవానీ పీఠం ఆధ్వర్యంలో బోనాల జాతర కనులపండువగా సాగింది. వందల సంఖ్యలో భవానీ దీక్షాపరులు, భక్తులు తరలివచ్చారు. మహిళలు అమ్మవారి బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపు చేశారు. ఉపమాక దుర్గాభవానీ గురు భవానీలు దవరసింగి రాంబాబు, కొప్పిసెట్టి సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించిన బోనాల సంబరం ఆద్యంతం భక్తులను పులకింపచేసింది. అనంతరం ఉపమాక కామాక్షి ఆలయం వద్ద బోనాలను సమర్పించారు. తదుపరి దుర్గాభవానీ పీఠం వద్ద వందలాది మందికి అన్నప్రసాదాలు పంచిపెట్టారు.

బొడ్డేడకు ఘన సన్మానం



బొడ్డేడను సన్మానిస్తున్న కంబాల, చిక్కాల


పాయకరావుపేట: వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్తగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్‌ను పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు సన్మానించారు. బొడ్డేడ ప్రసాద్ ఆదివారం అడ్డురోడ్డు వచ్చిన వచ్చిన సందర్భంగా వీరు శాలువా వేసి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, ఎస్.రాయవరం మండల అధ్యక్షుడు మధువర్మ, పాయకరావుపేట మండల మాజీ అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, మాసాహేబుపేట సర్పంచ్ గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీ మండల కమిటీ ఏర్పాటు



మండలాధ్యక్షుడిగా మధువర్మ

ఎస్.రాయవరం: 27 మంది సభ్యులతో వైఎస్సార్ సీపీ మండల కమిటీ నియమితులైంది. మండల అధ్యక్షుడిగా ఎస్.ఏ.ఎన్. మధువర్మ, ఉపాధ్యక్షులుగా వెదుళ్ల బంగారి, మైలపల్లి రాజారావు, జనరల్ సెక్రటరీలుగా కె.శ్రీనివాసరావు, అల్లాడ నాగరాజు, ఐ.వి. రత్నంబాబి, బొండా సత్యనారాయణ, కార్యదర్శులుగా చేకూరి అచ్చుత్‌రామరాజు, వైబోయిన సత్యనారాయణ, గనగళ్ల రాజేష్, ఎరిపల్లి రమణ, అన్నం చిరంజీవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా గరగా శ్రీను, నాగంబోయిన శ్రీనివాసరావు, చోడిపల్లి మల్లికార్జునరావు, మైలారు శ్రీనివాసరావు, యేజర్ల కిరణ్‌కుమార్, వీసం వెంకటరమణ, కోశెట్టి వెంకటరమణ, కురందాసు గణేశ్వరరావు, కట్టుమూరి చంద్రరావు, శిగిరెడ్డి అప్పారావు, శానాపతి వి.వి.ఎస్. నారాయణ పాల్గొన్నారు.





ఉపాధ్యక్షులుగా వెదుళ్ల బంగారి, మైలపల్లి రాజారావు

ద్విచక్ర వాహనం చోరీపై ఫిర్యాదు

మునగపాక: మండలంలోని పల్లపు ఆనందపురంలో ద్విచక్ర వాహనం చోరీపై మునగపాక పోలీసులకు ఆదివారం బాధితుడు అరసవిల్లి కృష్ణ ఫిర్యాదు చేశాడు. పల్లపు ఆనందపురంలో నివాసం ఉంటున్న కృష్ణ శనివారం రాత్రి తన ద్విచక్ర వాహనాన్ని ఇంటి ఆవరణలో ఉంచాడు. ఆదివారం తెల్లవారు లేచి చూసేసరికి బైక్ కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సేవగరిడీ దాసులకు సత్కారం



సేవగరిడీ దాసులను సత్కరిస్తున్న పాలమరశెట్టి సేవగరిడీ సభ్యులు

మునగపాక: మండలంలోని నాగులాపల్లిలో సేవగరిడీ దాసులకు ఘన సత్కారం నిర్వహించారు. గ్రామంలోని పాలమరశెట్టి సేవగరిడీ తోడపెద్దు అచ్చుపోతలో భాగంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన 32 సేవ గరిడీల దాసులను ఆదివారం స్థానికులు ఘనంగా సత్కరించారు. తోడపెద్దును పాలమరశెట్టి సూర్యనారాయణ దంపతులు కొనుగోలు చేసి కమిటీకి అప్పగించారు. మూల దాసుడు పాలమరశెట్టి సంతోష్, స్థానికులు మళ్ల ఉమామహేశ్వరరావు, పాలమరశెట్టి నూకాలయ్య, నాగప్పారావు, జగన్ హరి, మళ్ల అప్పలనాయుడు, మళ్ల కాళేశ్వరరావు తదితరులు సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

- గొడిచర్ల, ఎస్.రాయవరంలో ఏర్పాటుపై హామీలు
- 2 దశాబ్దాలుగా పట్టించుకోని పాలకులు
- దూర ప్రాంతాలకు వెళ్లలేక ఇబ్బందులు
- మధ్యలో చదువు మానేస్తున్న విద్యార్థులు
- ఇంకా అందని తల్లికి వందనం

కలగానే జూనియర్ కళాశాలలు



జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాల్సిన గొడిచర్ల ఉన్నత పాఠశాల

నక్కపల్లి: పేద విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకోవడం లేదు. నియోజకవర్గంలో నక్కపల్లి, ఎస్.రాయవరం మండల విద్యార్థులకు జూనియర్ కళాశాలలు కలగా మిగిలిపోతున్నాయి. దాంతో ప్రైవేటు కళాశాలల్లో విద్యనభ్యసించే స్తోమత లేకపోవడం, ప్రభుత్వ కళాశాలలకు వెళ్లేందుకు దూరాభారం కావడం వల్ల ప్రతిభగల విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు.

నక్కపల్లి మండలంలో 32 గ్రామాలున్నాయి. శివారు గ్రామాలు మరో పది వరకు ఉన్నాయి. 72 ప్రాథమిక, జెడ్పీ పాఠశాలలు ఉన్నాయి. మండల కేంద్రం నక్కపల్లిలో మాత్రమే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉంది. 12 మెరక గ్రామాలకు చెందిన విద్యార్థుల కోసం గొడిచర్లలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని రెండు దశాబ్దాలుగా పాలకులు హామీలు ఇస్తున్నా కార్యరూపం దాల్చలేదు. ఫలితంగా ఈ గ్రామాల నుంచి 500 మందికిపైగా విద్యార్థులు ఇంటర్ చదువుల కోసం పాయకరావుపేట, తుని, నక్కపల్లి, ఎలమంచిలి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. బాలుర వరకు పర్వాలేదు. బాలికలయితే వారి తల్లిదండ్రులు సరైన రవాణా సదుపాయాలు లేక దూర ప్రాంతాలకు పంపించలేక పదో తరగతితోనే ఆపేస్తున్నారు. ఇటువంటి బాలికలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అందని ద్రాక్షగా మిగులుతోంది. గొడిచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తామని చేసిన ప్రకటనలు అమలు కావడం లేదు. ఇక్కడ అన్ని వసతులు ఉన్నాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కోటి రూపాయలు పైనే వెచ్చించి అదనపు భవనాలు నిర్మించింది. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో ఈ ఏడాదైనా ఈ కళాశాలలు మంజూరు కాకపోతాయా, తరగతులు ప్రారంభించకపోతారా అని వేయికళ్లతో ఎదురు చూసే విద్యార్థుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లుతోంది.

గత్యంతరం లేక ప్రైవేటు కళాశాలలకు..

ఎస్.రాయవరం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదు. ఇక్కడా 25 గ్రామాలున్నాయి. 65కిపైగా పాఠశాలలున్నాయి. ఏటా 500మందికిపైగా విద్యార్థులు పదో తరగతి పూర్తి చేసి ఇంటర్లో జాయిన్ అవుతున్నారు. గత్యంతరం లేక ప్రైవేటు కళాశాలల్లో చేరాల్సి వస్తోంది. వేలాది రూపాయలు వెచ్చించి ఇంటర్ చదువుకోవాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇంటర్ విద్యార్థులకు సైతం అమ్మఒడి వర్తింపజేశారు. కూటమి ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు తల్లికి వందనం వర్తింపజేయలేదు. ఈ పథకం వస్తుంది, ఫీజులు కట్టవచ్చు అని ఆశతో ఇంటర్మీడియట్ ప్రైవేటు కళాశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. తల్లికి వందనం అమలు చేయకపోవడంతో వీరంతా అప్పులు చేసి ఫీజులు చెల్లించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం స్పందించి నక్కపల్లి మండలం గొడిచర్ల, ఎస్.రాయవరం మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

తల్లికి వందనం వర్తింపజేయ లేదు



ఎస్.రాయవరం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక ప్రైవేటు కళాశాలలు వేలాది రూపాయలు చెల్లించి చేరాను. పదో తరగతి వరకు అమ్మఒడి వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంటర్ విద్యార్థులకు తల్లికి వందనం వర్తింపజేయలేదు. దీంతో అప్పులు చేసి ఫీజులు చెల్లించుకోవాల్సిన దుస్థితి వచ్చింది. **ప్రభుత్వ కళాశాల లేక**, ఉన్నత చదువులకు **ఆర్థిక సాయం చేయ**క మాలాంటి పేద **విద్యార్థులు ఆర్థిక ఇబ్బం**దులు పడుతున్నారు. **ప్రభుత్వం స్పందించాలి**.

హర్షవర్ధన్, విద్యార్థి, కొరుప్రోలు

15 కిలోమీటర్ల దూరం వెళ్లాలి



గొడిచర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చాలా ఏళ్ల నుంచి చెబుతున్నారు. కార్యరూపం దాల్చడం లేదు. మెరక గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇంటర్ కోసం 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాయకరావుపేట, తుని, నక్కపల్లి వెళ్లాల్సి వస్తోంది. ప్రైవేటు కళాశాలల్లో వేలాది రూపాయలు చెల్లించుకునే స్తోమత లేక పదో తరగతితోనే ఆపేస్తున్నారు. బాలికల్లో డ్రాపౌట్లు ఎక్కువగా ఉన్నాయి.

– వెలగా వెంకటశివ, గొడిచర్ల

గ్రామ స్థాయిలో బలంగా వైఎస్సార్‌సీపీ



డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న అమర్‌నాథ్, జోగులు తదితరులు



పెద్ద ఎత్తున హాజరైన పార్టీ శ్రేణులు

- పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్
- డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ

ఎస్.రాయవరం: మండలంలో వైఎస్సార్‌సీపీ అత్యంత బలంగా ఉందని పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. అడ్డురోడ్డులో వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఏర్పాటు నుంచి లక్షలాది మంది కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తున్నారన్నారు. మండలంలో కొంతమంది పార్టీని వీడినా రెట్టింపు స్థాయిలో కార్యకర్తలు పని చేసేందుకు ముందుకు రావడమే దీనికి నిదర్శనం అన్నారు. పార్టీ అధికారంలో లేకున్నా గ్రామ స్థాయిలో అత్యంత బలంగా ఉందన్నారు. త్వరలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే విధంగా చేస్తామన్నారు. నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో ఏర్పాటు కాబోతున్న బల్క్ డ్రగ్ పార్క్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న నిరసనకారులకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి సమస్య తీసుకెళ్లామన్నారు. అవసరమైతే జగన్‌మోహన్‌రెడ్డి రాజయ్యపేట వచ్చి మద్దతు తెలిపి ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామన్నారు. అనంతరం డిజిటల్ బుక్ స్కానర్ల ఆవిష్కరణ చేశారు. కూటమి పాలనలో పార్టీ కార్యకర్తలపై వేధింపులు గురించి క్యూఆర్ స్కాన్ చేసి నమోదు చేయాలని కోరారు. పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డే ప్రసాద్, పరిశీలకురాలు శోభా హైమావతి, యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త, పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు కరణం ధర్మశ్రీ, రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకుడు పైలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యారాయణరాజు, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, రాష్ట్ర అదనపు కార్యదర్శి దత్తుడు సీతబాబు, నక్కపల్లి మండల అధ్యక్షుడు శీరం నరసింహమూర్తి, ఎస్.రాయవరం మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ, సర్పంచ్‌లు శానాపతి శ్రీరాములు, మైలపల్లి శ్రీనివాసరావు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గపల్లి సాయి, నాయకులు ధనిశెట్టి బాబూరావు, అమ్మాజీ, చొప్పా రాజు, గరగా శ్రీను, బోడిపల్లి గోవిందు, వియ్యపు సింహాద్రి పాల్గొన్నారు.

కార్యకర్తలకు డిజిటల్ బుక్‌తో న్యాయం



డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న కరణం ధర్మశ్రీ, శోభా హైమావతి పార్టీ నాయకులు

- ఇబ్బంది పెట్టేవారి వివరాలను అందులో నమోదు చేస్తాం
- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్టీ పార్లమెంట్ పరిశీలకురాలు శోభా హైమావతి
- యలమంచిలి పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ



పార్టీ నాయకులకు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ చూపుతున్న కరణం ధర్మశ్రీ

యలమంచిలి రూరల్: కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై కేసులు బనాయించి వేధిస్తోందని, అలాంటి వారందరికీ న్యాయం చేయడానికే పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను ప్రవేశ పెట్టారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు శోభా హైమావతి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ స్కానర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర్నుంచి 300 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలను హత్యకు గురయ్యారని ఆరోపించారు. ఇతర జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లలో అన్యాయంగా కేసులు పెట్టి బెయిల్ రాకుండా రోజుల తరబడి జైళ్ల పాలయ్యేలా పోలీసులతో కుట్రలు చేస్తున్నారన్నారు. పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయడానికి డిజిటల్ బుక్‌లో సాక్ష్యాలతో సహా నమోదు చేసుకునే అవకాశం పార్టీ అధ్యక్షుడు కల్పించారన్నారు. దీనిపై పార్టీ నాయకులంతా కింది స్థాయి శ్రేణులకు అవగాహన కల్పించి అందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. డిజిటల్ బుక్ కార్యకర్తలకు ఓ పెద్ద అభయంగా ఆయన అభివర్ణించారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ పేరిట అరాచకం

రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని మాజీ ఎమ్మెల్యే,అనకాపల్లి పార్లమెంట్ పార్టీ పరిశీలకురాలు శోభా హైమావతి విమర్శించారు. 2029లో రాబోయేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనన్నారు. అందుకే ఇప్పట్నుంచి ప్రతి కార్యకర్తకు అండగా ఉండాలని అధినేత నిర్ణయించారన్నారు. ఎక్కడైనా పార్టీ కార్యకర్తకు అన్యాయం జరిగితే స్కానర్ ద్వారా వివరాలు పంపించాలన్నారు. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే ఉత్తరాంధ్రలోనూ అరాచకాలు పెరిగిపోయాయన్నారు. కార్యక్రమంలో యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, యలమంచిలి పట్టణం, రూరల్ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కొల్లి త్రినాథ్, రాంబిల్లి ఎంపీపీ గొట్టుముక్కల శ్రీనుబాబు, నెట్టిం సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వర్రావు, రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు పలివెల అమృతవల్లి, రాంబిల్లి జెడ్పీటీసీ ధూళి నాగరాజు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉద్దండం త్రినాథరావు(యూటీఆర్), సీనియర్ నాయకులు సేనాపతి రాము, దూది నర్సింహమూర్తి, అచ్యుతాపురం అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్రావు, దాసరి కుమార్, వార్డు కౌన్సిలర్లు రాపేటి సంతోష్, పిట్టా సత్తిబాబు, కాళ్ల సీతారాం, పందూరి గోవిందు, పిల్లా గొవింద అయ్యలనాయుడు, కోడిగుడ్డు రమణ, ఈరిగిల చంటి, అడపా అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతన అలవరుచుకోవాలి



జెడ్పీటీసీ సభ్యుడు స్వామి సత్యనారాయణను సత్కరిస్తున్న యూనియన్ సభ్యులు

మునగపాక: ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవరుచుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ కోరారు. స్థానిక నందీశ్వర తులసీ వేదికపై 36 సంవత్సరాలుగా నవ యువత యూనియన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ అమ్మవారిని ఆదివారం ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవకాశం ఉన్నంతలో దేవాలయాలను సందర్శించాలన్నారు. తద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో విగ్రహ విరాళ దాత ఆడారి కృష్ణ, పెద్దలు పెంటకోట విజయ్, టెక్కలి పరశురామ్, పెంటకోట గిరిబాబు, యూనియన్ అధ్యక్షుడు ఆడారి నూకప్పలనాయుడు, కార్యదర్శి పీలా సూరిబాబు, కోశాధికారి పెంటకోట శ్రీనివాసరావు, పెంటకోట నాయుడు, మళ్ల జగ్గప్పారావు, ఆడారి గోపి, పెంటకోట శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అన్నసమారాధనలు

దుర్గాదేవిని దర్శించుకున్న పార్టీ నేతలు ధర్మశ్రీ, ప్రసాద్



మునగపాక లింగరాయి గుడి ఆవరణలో అన్నసమారాధన



అమ్మవారిని దర్శించుకుంటున్న విరాళం దాత రవీంద్రరాజు, భవానీ భక్తులు

మునగపాక: దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి మండపాల్లో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అంబలం పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం మునగపాక లింగరాయి గుడి ఆవరణ, నందీశ్వర ప్రాంగణం, మూలపేట తదితర గ్రామాల్లో అన్నసమారాధనలు నిర్వహించారు. పల్లపు ఆనందపురంలో అమ్మవారిని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ దర్శించుకున్నారు. దుర్గాదేవి అమ్మవారు చండీమాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

అన్నసమారాధనలకు విరాళం

అచ్యుతాపురం రూరల్: మండలంలో మళ్లవరం, నరేంద్రపురం గ్రామాల్లో భవానీభక్తుల అన్నసమారాధనలకు వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నమరాజు రవీంద్రరాజు రూ.7 వేలు విరాళంగా అందజేశారు. అదేవిధంగా అమ్మవారికి సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ రావి నాగలక్ష్మిశోభనబాబు, చందక శ్రీను, కశిరెడ్డి సూరిబాబు, బత్తిన అప్పలరాజు, ప్రగడ శ్రీను పాల్గొన్నారు.

యలమంచిలి రూరల్: పట్టణంలోని సమితి ఆఫీసు వీధిలో ఆధ్యాత్మిక గాయత్రీ జ్ఞానపీఠంలో ఆదివారం అమ్మవారిని మహా చండీ రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. దిమిలిరోడ్డు వాసవీ కన్యకాపరమేశ్వరి ఏడో రోజు శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం రాత్రి ఆలయ ప్రాంగణంలో విశాఖపట్నంకు చెందిన సాయిశ్రావణి, బలరాం,సత్యవర్ధన్ భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. పద్మనాభరాజుపేట దుర్గాదేవి ఆలయంలో అన్నసమారాధన నిర్వహించారు. నిర్వాహకులు బూరెలతోపాటు కూపన్లు ఇచ్చి డ్రా తీశారు. విజేతలకు జెర్రిపోతుల వెంకట్రావు సొంత నిధులతో బహుమతులు అందజేశారు.

ఎస్.రాయవరం: చినగుమ్ములూరులో పేట తుల్లి కార్యక్రమం వేడుకగా జరిగింది. 200 మంది భవానీమాలధారణ భక్తులు గ్రామ వీధులన్నీ పసుపు నీళ్లతో అభిషేకించారు. శరణఘోష, అమ్మవారి భక్తి గీతాలతో నృత్యం చేసి పురవీధుల్లో తిరిగి సందడి చేశారు.



పీఎస్ఆర్ పేట దుర్గాదేవి ఆలయంలో భక్తులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు



వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో లలితా సహస్రనామ పారాయణం చేస్తున్న మహిళలు



అమ్మవారికి సారె ఊరేగింపు

బొడ్డేడకు అభినందనలు



బొడ్డేడను సన్మానిస్తున్న దృశ్యం



బొడ్డేడ ప్రసాద్‌ను సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు

మునగపాక: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ కోరారు. పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా ప్రకటించిన నేపథ్యంలో పలు ప్రాంతాలకు చెందిన పార్టీ శ్రేణులు ఆయన్ను ఘనంగా సత్కరిస్తున్నారు. ఆదివారం ఒంపోలుకు చెందిన పార్టీ నేతలు తరలివచ్చి పూలమాలతో సత్కరించారు. పార్టీ నేతలు నరాలశెట్టి సూర్యనారాయణ, బొద్దపు శ్రీరామమూర్తి, ద్వారం రామునాయుడు, ద్వారం జానకీరామ్, దొడ్డి చిన్న, నరాలశెట్టి తాతారావు, రామకృష్ణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి రూరల్: స్థానిక పార్టీ కార్యాలయంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్‌ను కరణం ధర్మశ్రీ, పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకురాలు శోభా హైమావతి, ఎంపీపీ బోదెపు గోవింద్, పట్టణం, రూరల్ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కొల్లి త్రినాథ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వర్రావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉద్దండం త్రినాథరావు(యూటీఆర్) పాల్గొన్నారు.

వెంకన్న ఆలయ నిర్మాణానికి విరాళాలు



రూ.70 వేల విరాళం అందజేస్తున్న రాము

మునగపాక: కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు మునగపాకలో చురుగ్గా సాగుతున్నాయి. పలువురు భక్తులు తమవంతు సాయం అందజేస్తూ ఆలయ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. ఆదివారం మునగపాకకు చెందిన శరగడం రాము, సునీత దంపతులు రూ.70 వేలు విరాళంగా అందజేశారు. నాగులాపల్లికి చెందిన పెంటకోట వేంకట రత్నంనాయుడు, భారతి దంపతులు రూ.50,116, మునగపాకకు చెందిన బొడ్డేడ మోహనరావు, జ్యోతి దంపతులు రూ.5,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ బద్దెం సూర్యనారాయణ, దాడి ముసిలినాయుడు, సూరిశెట్టి రాము, కాండ్రేగుల జగ్గారావు, మొల్లేటి సత్యనారాయణ, పెంటకోట సత్యనారాయణ(నానబ్బాయి), ఎంఎం నాయుడు, పెంటకోట ఉమేష్, బొడ్డేడ రామునాయుడు, వెలగా శ్రీనివాసరావు, పెంటకోట ఆది విష్ణు తదితరులు పాల్గొన్నారు.